క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

దేవరకొండ : మండల పరిధిలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్‌లో 2024–25 విద్యా సంవత్సరానికి మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సువర్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో 40సీట్ల చొప్పున 160సీట్లు ఇంగ్లిష్ మీడియంలో అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. 2023–24 విద్యాసంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 25తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. తెలంగాణ ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం విద్యార్థుల ఎంపిక ఉంటుందని ఆమె తెలిపారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని షిలోహు ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఈనెల 6న బీవీఎస్ పేరిట ప్రారంభమైన ఉచిత వేసవి శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ శిబిరంలో కొండమల్లేపల్లి, దేవరకొండ, నాంపల్లి, గుర్రంపోడు, పీఏపల్లి మండలాలకు చెందిన సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు దేవకుమార్, విద్యాసాగర్, సామేల్, శాంసన్లు తెలిపారు. శిబిరంలో చిన్నారుల ఆసక్తికి అనుగుణంగా నైతిక విలువలు, క్రమ శిక్షణ, చిత్ర లేఖరం, నృత్యం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థికి మాలమహానాడు మద్దతు

నిడమనూరు : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి మాలమహానాడు మద్దతు ఇస్తుందని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధు తెలిపారు. మండలంలోని తుమ్మడంలో శనివారం మాలమహానాడు నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన వెంట మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు, నాయకులు సుదర్శన్, కోటయ్య, యాదగిరి ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే సమగ్రాభివృద్ధి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ : మైనంపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్



మిర్యాలగూడ : మాట్లాడుతున్న రంగారెడ్డి, చిత్రంలో అభ్యర్థి రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

దేవరకొండ : కాంగ్రెస్ పార్టీతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం దేవరకొండ మండల పరిధిలోని మైనంపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాల నరసింహారెడ్డి, కొర్ర రాంసింగ్, ముక్కమళ్ల వెంకటయ్య, సీత్యానాయక్, పాండునాయక్ పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి

మిర్యాలగూడ : దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఇండియా కూటమి నాయకులు అన్నారు. శనివారం పట్టణంలో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు స్కైలాబ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

దేవరకొండ : ఇండియా కూటమి బలపర్చిన నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కంబాలపల్లి ఆనంద్ శనివారం మండల పరిధిలోని తాటికోల్ ఉపాధి హామీ కూలీలను కోరారు. ఆయన వెంట పల్స వెంకటయ్య, ముత్యాలు ,తదితరులున్నారు.

నందికొండలో ముమ్మరంగా ప్రచారం

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం ముమ్మరంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో శంకర్, సునందారెడ్డి, జానకిరెడ్డి, ఉంగరాల శ్రీను, బాలాజీనాయక్, నరేందర్, నాగరాజు, మంగ్తానాయక్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

దామరచర్లలో..

మిర్యాలగూడ : కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకుడు ఘనిషాహిద్ ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈనెల 13న హస్తం గుర్తుకు ఓటు వేసి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించినట్లయితే నల్లగొండ జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

ముత్తిరెడ్డికుంటలో భారీ ర్యాలీ

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం పట్టణంలోని ముత్తిరెడ్డికుంటలో స్థానిక కౌన్సిలర్ పత్తిపాటి సంజాతనవాబు ఆధ్వర్యంలో వెయ్యి మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత మేరెడ్డి కేశవరెడ్డిలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులున్నారు.

త్రిపురారం : నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని నర్లకంటి గూడెంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు నరేందర్, శ్రీనివాస్, సోమయ్య, రాము, వెంకటయ్య, కృష్ణ పాల్గొన్నారు.

డీఆర్‌సీని పరిశీలించిన ఆర్డీఓ



డీఆర్‌సీని పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డీఆర్‌సీ(పోలింగ్ సామగ్రి పంపిణీ, సేకరణ కేంద్రం)ను శనివారం ఆర్డీఓ శ్రీనివాస్‌రావు పరిశీలించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 264 పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, ఇతర సామగ్రిని తీసుకెళ్లేందుకు వచ్చే 1250 మంది ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఓపీలు, 50 మంది మైక్రో అబ్జర్వర్లు, 30 మంది రూట్ ఆఫీసర్లు, 17 సెక్టోరల్ ఆఫీసర్లు కూర్చొనే విధంగా కంపార్ట్‌మెంట్‌లు ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ శ్రీనివాస్‌రావు తెలిపారు. ప్రాథమిక చికిత్స కేంద్రం, వైద్యారోగ్య శాఖ కౌంటర్ ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ హోంఓటింగ్‌లో 363 మందికి గాను 333 మంది ఓటు హక్కు వినియోగించుకోగా పోస్టల్ బ్యాలెట్‌లో 2545 మందికిగాను 2395 మంది ఓటు వినియోగించుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్లు హరిబాబు, సురేష్, జవహర్, శ్రీనివాస్‌శర్మ, ఆర్‌ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, శ్యామ్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నాగార్జునసాగర్ : పెద్దవూర మండలంలోని పెద్దవూర, పర్వేదుల గ్రామపంచాయతీల నుంచి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ర్నాటిలింగారెడ్డి, పెద్దవూర జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో సాగర్‌లోని మాజీ మంత్రి జానారెడ్డి నివాసంలో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పర్వేదుల ఎంపీటీసీ శ్రీరాములు, చింతపల్లి తాజామాజీ ఉపసర్పంచ్ కొండలు, రైతు సంఘం మాజీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు రంజిత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. వీరితో పాటు సుమారుగా 100కుటుంబాల సభ్యులు పార్టీలో చేరారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి



త్రిపురారం : ప్రచారం చేస్తున్న ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్ నాయక్, తదితరులు

త్రిపురారం : బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జానయ్య, వెంకట్ రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షుడు షేక్ దస్తగిరి, యాదయ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పెద్దవూర : అభివృద్ధి అంతా బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలోనే జరిగిందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు చెన్ను సుందర్‌రెడ్డి, లింగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రమావత్ రవినాయక్, శ్రీకర్, పాదిళ్ల శ్రీను, మెండె సైదులు, శశిధర్‌రెడ్డి, చెన్ను వెంకట్‌రెడ్డి, శంకర్, గ్రామ శాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ నేత నల్లమోతు సిద్ధార్థ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజలు ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అన్నబీమోజు నాగార్జునచారి, శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ చైతన్య పాల్గొన్నారు.

తెలంగాణలో బీజేపీకే మెజార్టీ ఎంపీ సీట్లు



మిర్యాలగూడ టౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న చాడ శ్రీనివాస్‌రెడ్డి



పెద్దవూర : మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో బీజేపీకే మెజార్టీ ఎంపీ సీట్లు వస్తాయని ఆ పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారీ చాడ శ్రీనివాస్‌రెడ్డి, పొలిటికల్ ఎన్నికల ఇన్‌చార్జ్, మాజీ మేయర్ సుభాష్‌చందర్ అన్నారు. శనివారం పట్టణంలోని రామచంద్రాగూడెంలో నిర్వహించిన బీజేపీ బూత్ స్థాయి నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీనివాస్‌రావు, సత్యప్రసాద్, లచ్చిరెడ్డి, ప్రభాకర్, సరితశేఖర్, పురుషోత్తంరెడ్డి, రమేష్, హన్మంతరెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి, ప్రసాద్, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు వెంకటరమణ అన్నారు. శనివారం పట్టణంలోని ఈదులగూడెంలోని ఐదో వార్డు 125, 126వ పోలింగ్ బూత్‌లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘువారెడ్డి, బూత్ అధ్యక్షులు లింగంపల్లి సందీప్, చరణ్‌తేజ, అజయ్, విజయ్ ఉన్నారు.

పెద్దవూర : అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమని, కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీజేపీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నివేదితారెడ్డి, రాష్ట్ర నాయకులు రంజిత్‌యాదవ్, వెంకట్‌నారాయణరెడ్డి, నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింహా, శంకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

సైదిరెడ్డిని గెలిపించాలి

నిడమనూరు : మండలంలోని ఎర్రబెల్లి, జూలకంటి వారి గూడెం, ఊట్కూర్ గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని పార్టీ రాష్ట్ర నాయకుడుమన్నెం రంజిత్ యాదవ్ కోరారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయనింటింటి ప్రచారం చేపట్టారు. ఆయన వెంట బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు వీరారెడ్డి, వెంకటేశ్వరలరెడ్డి, కిరణ్, రాజశేఖర్, జ్యోతి, పాల్గొన్నారు.

త్రిపురారం : బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపుడి సైదిరెడ్డిని బారీ మెజార్టీతో గెలించాలని కోరుతూ త్రిపురరాం బీజేపీ ఆద్వర్యంలో మండల కేంద్రంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై కర పత్రాలు చూపుతూ ఓటర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి

గుర్రంపోడు : ఇండియా కూటమి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఎం జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు కున్‌రెడ్డి నాగిరెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన ఇండియా కూటమి సమావేశంలో మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను ఓడించి ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి వచ్చేలా రఘువీర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, సీపీఎం మండల కార్యదర్శి కామేశ్వర్, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి సర్వయ్య, కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, జాలచినసత్తయ్య యాదవ్, మేడి వెంకన్న, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన



రమ్యశ్రీని సన్మానిస్తున్న పాండురంగారెడ్డి

హాలియా : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని రమ్యశ్రీ పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ మార్కులతో పాటు బాసర ఐఐటీలో సీటు సాధించింది. శనివారం అనుముల గ్రామంలో రమ్యశ్రీని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థినికి ఆర్థిక సాయం అదజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, హైస్కూల్ కృష్ణ హెచ్ఎం మూర్తి, తండ్రి సైదులు, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ రాంరెడ్డి, పాల్గొన్నారు.